# కుక్కతోక మార్కు మార్పు

స్కెచ్

## కాలనాథభట్ల వీరభద్రశాస్త్రి

సుమారు డెబ్బై అయిదేళ్ళ క్రితం పిచ్చమ్మకు ఆమె మూడో ఏటనే పెళ్ళిచేసారు. పదమూడో ఏడు వచ్చేనరికి ఆవె ఐదోతనమూడింది. ఇకనేం ఆచారం ప్రకారం సకల లాంఛనాలతోనూ వితంతువును చేసారు. క్షమించాలి మరీ పచ్చిగా చెప్తున్నందుకు. లాంఛనాలంటే గుండుతో సహా.

ఆపైన ఆమె జీవితం వంటింటికే పరిమితం అయింది. ఎవరికీ కనపడకూడదు. అపశకునం కదా ! ఎదురు రాకూడదు. ఒకపూటే భోజనం. రాత్రిపూట వుప్పు పిండి ఫలహారం. వంటింటి పని ఆమెదే.

మడి మడి మడి. తద్దినాలలో వంట ఆమే చెయ్యాలి. భర్తపోయిన ఏ యువతినైనా వితంతువును చెయ్యాలంటే కర్మ పదో రోజున ఈవిడను పిలిచేవారు. భర్తపోయిన ఆడదానిని పదోరోజున వితంతువును చేసాక మంచిరోజు వరకూ ఆమెను ఎవ్వరూ చూడరు.

పిచ్చమ్మగారికి ఈ దోషం వర్తించదట. అందుచేత ఈ కొత్త వితంతువుకు ఈమె తోడు తరం మారింది. అంటే మా తరం పద్ధతులూ కొంచెం మారాయి. కొన్ని వెసులుబాట్లు కలిగాయి. వితంతువులు చాలామట్టుకు కేశవిసర్జనకు బలిగాకుండా కాపాడబడ్డారు.

ఆంక్షలు తగ్గాయి. ముఖ్యంగా బాల్యవివాహ నిషేధచట్టం అమలులోకి వచ్చింది. గురజాడ వారి దెబ్బకు బాల్యవివాహాలకు బ్రేక్ పడింది. భార్యలు పోయిన మగ విధర్మపత్నులు (వితంతువులు అనవచ్చా?) గత్యంతరం లేక ఫాల్ఘాట్ లాంటి ప్రాంతాలకు వెళ్ళి ఆడపిల్లల్ని కొనుక్కు తెచ్చుకొని పెళ్ళి చేసుకొనేవారు.

దరిమిలా ధైర్యవంతులు స్త్రీజనోద్ధరణ ఉద్యమాలతో వితంతువులైనవారికి పునర్వివాహాలు జరిపారు. ఇది ముఖ్యంగా కందుకూరి వీరేశలింగం పంతులుగారి చలవే.

మా తర్వాత తరం వచ్చేసరికి యువతులలో చదువుకోవడం, సాంఘిక దురాచారాల్ని ఖండించడం వంటి అభ్యుదయ భావాలు పెంపొందాయి. పునర్వివాహాలకు అభ్యంతరాలు తగ్గాయి. తర్వాత తర్వాత పునర్వివాహాలు అసలు సమస్యగానే పరిగణింపబడలేదు.

అదేదో మామూలు ఆచారంగా సమాజంలో కలిసిపోయింది. శాఖాంతర వివాహాలు, కులాంతర వివాహాలు, చివరకు ఖండాంతర వివాహాలకు కూడా తగు ప్రోత్సాహం లభించింది. కాలగమనంలో ఆచార వ్యవహారాల్లో ఎన్నో మార్పులు వచ్చినా కొంతమంది యువకుల దృక్పదంలో మాత్రం సంకుచితత్వం పోలేదు.

✿ ✿ ✿

కొన్నాళ్ళు భర్తతో కాపురం చేసి వితంతువైన విమలను మోహన్ అభ్యుదయ భావావేశంలో పెళ్ళి చేసుకొన్నాడు. మొదటిరాత్రి ఆమె గదిలోకి వచ్చి సిగ్గుతో నిలబడింది. అప్పుడు కూడా ఇలాగే సిగ్గు పడ్డావా?? అన్నాడు. విమల చివుక్కున తల పైకెత్తి అతని కేసి అసహ్యంగా చూసింది.

**కుక్కతోక సరి చేద్దామన్నా వంకర దాని సహజం !!**


స్వగృహ ఫుడ్స్

దీపావళి శుభాకాంక్షలు

Swagruha® Foods

Opp : P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA - 10
Phone : 2475763, Fax : 0866 - 2480200.
Eluru Road (Canara Bank Building).
Near Vijaya Talkies, Vijayawada - 520 002. Ph : 6626263.
10/2, Arundelpet, Guntur - 522 002. Ph : 2235350.
Visit us : www.swagruhafoods.net